keratam.in www.digital.keratam.in

# కెరటం

గురువారం, 24 నవంబర్ 2022 పేజీలు 08

ఫారెస్ట్ రేంజ్ అధికారిది

## ఖచ్చితంగా ప్రభుత్వ హత్య

- ప్రభుత్వ వైఫల్యంతోనే పోడు సమస్య పరిష్కారం కావట్లే..
- పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కింది
- టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ
- ఫారెస్ట్ అధికారి శ్రీనివాసరావు మృతికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాపం

2

ఫారెస్ట్ అధికారిది

# ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

- అధికారులకు, పోడు సాగుదారులకు గొడవలు పెట్టింది ప్రభుత్వం కాదా
- పోడు పట్టాల వాగ్దానం మర్చిపోయారా?
- కుర్చీ వేసుకొని కూర్చుని పట్టాలు ఇస్తా అన్న కెసిఆర్ కు ఇంకా కుర్చీ దొరకలేదా
- సున్నిత సమస్య సామరస్యంగా పరిష్కారం చూపండి
- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**శామ్, నవంబర్23(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెంజిల్లాలోని చంద్రుగొండ మండలం ఎర్రబోడు గ్రామంలో జరిగిన అటవీశాఖ అధికారి శ్రీనివాస్‌రావు మరణం ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన విషయమని, ఇదే క్రమంలో ఈ దుర్ఘటనకు పూర్తి భాధ్యత తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ వహించాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు డిమాండ్ చేశారు. పోడు భూముల విషయంలో జరిగిన దారుణ హత్యను ఆయన ఖండించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోడు భూముల్లో కుర్చీ వేసుకుని కూర్చుని మరీ పోడు సమస్యలు తీరుస్తా అని ప్రకటించిన కెసిఆర్‌కు ఇప్పటి వరకు తీరిక దొరకలేదా లేక కుర్చీ దొరకలేదా అని ప్రశ్నించారు. ఎన్నడూ లేనంతగా పోడు భూముల విషయంలో అటవీ శాఖ అధికారులు పంతానికి పోవడానికి కారణం ప్రభుత్వం ఇస్తున్న ఆదేశాలు కాదా అని నిలదీశారు. పోడు భూములను స్వాధీనం చేసుకునేందుకు అటవీ అధికారులు చేస్తున్న ప్రయత్నాలను పోడు రైతులు అడ్డుకునే క్రమంలో నిత్యం ఏదో ఒక జిల్లాలో గొడవలు జరుగుతున్నప్పటికి ప్రభుత్వం కావాలనే తాత్సారం చేస్తున్నారని విమర్శించారు. అడవినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న గిరిజనులు పోడు కొట్టుకుని సాగు చేసుకుంటున్న భూములకు పట్టాల సమస్య పరిష్కారం కాకపోవడం, భూములకు అటవీశాఖ అధికారులు ట్రెంచ్ కొట్టడం వంటి ఘటనల వల్ల పోడు భూములను కాపాడుకునేందుకు గిరిజనులు పోరాటం చేస్తున్నారు. పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక అటవీ హక్కుల చట్టం ద్వారా 99,486 మంది లబ్ధిదారులకు 3,31,07 ఎకరాలకు పట్టాలు అందించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కి దక్కిందని, 2014 ఎన్నికల్లో పోడు భూములకు పట్టాలిస్తామంటూ గద్దెనెక్కిన కేసీఆర్ నేటి వరకు ఎన్ని ఎకరాలకు పట్టాలు ఇచ్చారో తెలపాలన్నారు. ఈ క్రమంలో పట్టాలు రాని భూములను అటవీశాఖ అధికారులు తమ భూభాగంలో కలుపుకునేందుకు భూముల్లో ప్లాంటేషన్ వేయడంతోపాటు ట్రెంచ్‌లను ఏర్పాటు చేయడంతో ఎప్పట్నుంచో పోడు సాగు చేసుకుంటున్న రైతులకు అటవీశాఖ అధికారుల మధ్య గొడవలు వస్తున్నాయని తెలిపారు.



## సమర్థవంతమైన అధికారిని కోల్పోయాం

- విధుల నిర్వహణలో ఎంతో అంకితభావం కలిగిన వ్యక్తి
- అతని మరణం అటవీశాఖకు తీరని లోటు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్
- ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు భౌతికాయానికి నివాళి

**శామ్, నవంబర్23(కెరటం ప్రతినిధి)**

సమర్థవంతమైన అధికారిని కోల్పోయామని, విధుల నిర్వహణలో ఎంతో అంకితభావం కలిగిన వ్యక్తి అని, ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు మరణం అటవీశాఖకు తీరని లోటని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. అడవుల సంరక్షణలో భాగంగా విధి నిర్వహణలో మంగళవారం గుత్తి కోయల చేతిలో హత్య గావించబడిన ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు భౌతిక కాయానికి బుధవారం ఆయన స్వగ్రామంలో నివాళులు అర్పించారు. ఖమ్మం జిల్లా రఘునాథపల్లి మండలం, ఈర్లపుడి గ్రామంలోని స్వగృహంలో ఆయన పార్థీవదేహానికి పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. శ్రీనివాసరావు విధుల నిర్వహణలో ఎంతో అంకితభావం కలిగిన వ్యక్తి అని ఆయన సేవలు అటవీశాఖకు ఎంతో ఉపయోగపడ్డాయని, అతని మరణం అటవీశాఖకు తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అతని కుటుంబ సభ్యులను పరామర్శించి జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని చెప్పారు.

# ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌ని హత్య చేసిన నిందితుల అరెస్టు

**శామ్, నవంబర్23(కెరటం ప్రతినిధి)**

చంద్రుగొండ మండలం పోకలగూడెం ఫారెస్ట్ బీటులోని ప్లాంటేషన్ పనులను సందర్శించడానికి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చలమల శ్రీనివాసరావు, ఫారెస్ట్ సిక్షన్ ఆఫీసర్ తేజావత్ రామారావు కలిసి నిన్న అనగా 22.11.2022న ఉదయం 10 గంటలకు వెళ్లినారు. అక్కడ ప్లాంటేషన్ పనులను పరిశీలిస్తుండగా బెండాలపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని ఎఱ్ఱబొడు గుత్తికోయ గుంపునకు దగ్గరలో ఉన్న ప్లాంటేషన్లో పశువులను మేపుతున్నట్లు ఫోన్ ద్వారా సమాచారం అందుకున్న వెంటనే ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రామారావులు కలిసి బైకుపై సుమారుగా మధ్యాహ్నం 12.30 గంటల సమయానికి అక్కడికి చేరుకున్నారు. ఎఱ్ఱబొడు గుత్తికోయ గుంపునకు చెందిన మడకం తులా, పోడియం నంగా అను ఇద్దరు అదే సమయంలో అక్కడ పశువులు మేపుతుండగా వారి వద్దకు వెళ్లి మొక్కలు నాశనం అవుతున్నాయి ప్రక్కకు వెళ్లి పశువులను మేపుకోమని వారికి చెప్పినారు. ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు వారిని తన ఫోన్లో ఫోటోలు, వీడియోలు చిత్రీకరిస్తుండగా సెక్షన్ ఆఫీసర్ రామారావుపై



మడకం తులా అను వ్యక్తి కర్రతో దాడి చేస్తుండగా వారిని అడ్డుకుని ఎందుకు కొడుతున్నారని అడుగుతుండగానే ఇద్దరు నిందితులు మడకం తులా, పోడియం నంగాలు "మా వీడియోలు తీస్తావా" అంటూ ఇద్దరూ తమ వద్ద ఉన్న వేట కొడవళ్ళతో ఫారెస్ట్ రేంజర్‌పై దాడికి పాల్పడి విచక్షణా రహితంగా నరకడంతో ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు తీవ్ర రక్తస్రావంతో క్రింద పడిపోయినారు. ఆ దాడిని ప్రత్యేకంగా చూసిన సెక్షన్ ఆఫీసర్ రామారావు భయంతో అక్కడి నుండి పారిపోయి వెంటనే తన పై అధికారులకు సమాచారం అందించారు. అధికారులు వెంటనే ఘటనా స్థలానికి కారును పంపగా తీవ్రంగా గాయపడిన శ్రీనివాసరావుని అట్టి కారులో చంద్రుగొండ %ూఎజ% కి తరలించడం జరిగింది. అక్కడ ప్రధమ చికిత్స అందించి, మెరుగైన చికిత్స కోసం ఖమ్మం కిమ్స్ ఆసుపత్రికి తరలించగా 4.10 గంటల సమయంలో వైద్యులు పరీక్షించి ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు మరణించినారని తెలిపారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రామారావు ఫిర్యాదు మేరకు చంద్రుగొండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. అనంతరం సిఐ జూలూరుపాడు విచారణ చేపట్టి తన సిబ్బందితో కలిసి బుధవారం ఉదయం 10.30 గంటలకు ఎఱ్ఱబొడు గ్రామశివార్లలో సీతారామ కాలువ కట్ట వద్ద నిందితులైన మడకం.తులా, పోడియం.నంగాలను అదుపులోకి తీసుకుని విచారించగా వారిరువురు నేరం ఒప్పుకున్నారు. హత్యానంతరం వారిరువురు అడవిలో పడుకొని ఛత్తీస్గఢ్ రాష్ట్రం, సుకుమా జిల్లాలోని తన స్వగ్రామానికి పారిపోవడానికి డబ్బుల కొరకు ఎఱ్ఱబొడులోని తమ గుంపుకు వెళుతుండగా వీరిని అరెస్టు చేయడం జరిగింది. పట్టుబడిన వీరి హత్యాసమయంలో వారు ధరించిన దుస్తులను మరియు వద్ద నుండి కొడవళ్ళను ఉపయోగించిన వేట స్వాధీనపరచుకోవడమైనది. జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం వీరిరువురుని కోర్టు నకు తరలించడం జరుగుతుంది.

# ఫారెస్ట్ రేంజ్ అధికారిది ఖచ్చితంగా ప్రభుత్వ హత్య

- ప్రభుత్వ వైఫల్యంతోనే పోడు సమస్య పరిష్కారం కావట్లే..
- పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కింది
- టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ
- ఫారెస్ట్ అధికారి శ్రీనివాసరావు మృతికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాపం



**శామ్, నవంబర్23(కెరటం ప్రతినిధి)**

ఫారెస్ట్ రేంజ్ అధికారిది ఖచ్చితంగా ప్రభుత్వ హత్యేనని, ప్రభుత్వ వైఫల్యంతోనే పోడు సమస్య పరిష్కారం కావట్లేదని, సీఎం కేసీఆర్ కేవలం మాటలకే పరిమితం అవుతున్నారని, పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్య నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎడవల్లి మాట్లాడుతూ చంద్రుగొండ మండలంలో జరిగిన ఫారెస్ట్ అధికారి శ్రీనివాసరావు మృతికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాపం ప్రకటించారు. శ్రీనివాసరావు మృతిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది ఖచ్చితంగా టి.ఆర్.యస్ ప్రభుత్వ హత్యేనని విమర్శించారు. సీఎం కె.సి.ఆర్ చెప్పిన విధంగా పోడు భూములు సమన్వయం చేయకపోవడం వల్లనే ఈ ఘటనకు ప్రధాన కారణమని, కుర్చీ వేసుకొని కూర్చొని పని చేపిస్తా అని కేవలం మాటలకు మాత్రమే పరిమితమయ్యారే తప్ప, చేసింది ఏమి లేకపోవడం దౌర్భాగ్యమని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆనాడు దివంత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని, శ్రీనివాసరావు చనిపోవడానికి ముఖ్య కారణం ప్రభుత్వ వైఫల్యం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని పోడు భూములకు పట్టాలు ఇచ్చి ఫారెస్ట్ అధికారులను కాపాడాలని, ఫారెస్ట్ అధికారుల ప్రాణాలతో చెలగాటం ఆడటం తగదని, శ్రీనివాసరావు ఆత్మకి శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని ఎడవల్లి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, లక్ష్మిదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంథోటి పాల్, మాజీ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు గిన్నారపు నాగేందర్, కొత్తగూడెం పట్టణ మైనార్టీ మహిళ అధ్యక్షురాలు జేరిన, కొలిపాక సత్యనారాయణ, సైమాన్, శనగ లక్ష్మణ్, గడ్డిగుట్ట నరేష్, బట్టు గణేష్, మూడు విజయ్ తదితరులు పాల్గొన్నారు.






## వర్క్ షాప్‌ను విజయవంతం చేయండి

**కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్**



**శామ్, నవంబర్23(కెరటం ప్రతినిధి)**

ఈ నెల 26న సింగరేణి కాలరీస్ కంపెనీ వారు సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్‌ను మైన్స్‌లో అమలు చేసే సంభదిత అధికారులకు, సూపెర్వైసర్లకు, అన్నీ ట్రేడ్ యూనియన్ల నుండి ఇద్దరు ప్రతినిధులకు కొత్తగూడెం రీజియన్‌లోని యెల్లందు, మణుగూరు, కార్పొరేట్, కొత్తగూడెం ఏరియా వారికి ఆర్.సి. ఓ.ఏ. క్లబ్, రుద్రంపూర్ నందు సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్‌పై ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని, కావున సంభదిత అధికారులు, సూపెర్వైసర్లు, ఆయా యూనియన్లకు సంబధించిన ముఖ్య నాయకుడు తెలియజేసిన ఇద్దరు ప్రతినిధులు ఈ వర్క్ షాప్‌లో పాల్గొని దీనిని జయప్రదం జేయవలసినదిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కమ్ రమేష్ తెలియజేసినారు.

## తహసిల్దార్ కార్యాలయ ఎదుట ధర్నాను విజయవంతం చేయండి

**కాంగ్రెస్ పార్టీ పాల్వంచ టౌన్ అధ్యక్షులు నూకల రంగారావు పిలుపు**



**శామ్, నవంబర్23(కెరటం ప్రతినిధి)**

టీపీసీసీ అధ్యక్షులు ఎంపీ ఏ.రేవంత్ రెడ్డి పిలుపుమేరకు నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వాటిని విస్మరించి ఒంటెద్దు పోకడను నిరసిస్తూ ఉదయం 10.30 గంటలకు పాల్వంచ మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించబడునని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుదవారం మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రసంగించారు. రైతులకు ఒక లక్ష రుణమాఫీ రైతులు పండించిన వరి పంటకు వెంటనే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసి మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ధరణి పోర్టల్‌లో ఉన్న తప్పులను సరిచేసి భూ హక్కు పట్టాలు ఇవ్వాలని సక్రమంగా ప్రతి రైతుకు రైతుబంధు బీమా పథకం వర్తింపజేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందజేసే ఈ నిరసన కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, రైతు కాంగ్రెస్, ఎన్ఎస్‌విఐ విద్యార్థి, ఎస్‌టి, ఎస్సీ, బిసి మైనార్టీ సెల్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ఐఎన్‌టియుసి యూనియన్, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నూకల రంగారావు కోరారు.




## సెంట్రల్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎండి.రజాక్

**శామ్, నవంబర్23(కెరటం ప్రతినిధి)**

గోదావరిఖని ఇల్లందు క్లబ్‌లో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం సెంట్రల్ వర్కింగ్ కమిటీ సమావేశం టిబిజికేస్ రాష్ట్ర అధ్యక్షులు బి.వెంకట్రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కేంగర్ల మల్లయ్యలు పాల్గొన్నారు. అలాగే అన్ని ఏరియాల నుండి ఉపాధ్యక్షులు, సెంట్రల్ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు. కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్‌తో పాటు కాపు కృష్ణ, కుసాన వీరభద్రం, గోపు కుమార స్వామి, గూండ రాయలింగు, మురాద్, విప్లవ రెడ్డి,ఈ.మోహన్ రెడ్డి, సత్యనారాయణ, జల్లి కిరణ్ పాల్గొన్నారు. రాబోవు రోజులలో యూనియన్ తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి, నాయకులు, కార్యకర్తలు, యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని,అలాగే పలు సమస్యలపై చర్చించడం జరిగింది.

# చివరి గింజవరకు దాన్యాన్ని కొనుగోలు చేయాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా
- పెనగడప దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సిపిఐ జిల్లా నేతల బృందం



శామ్, నవంబర్23(కెరటం ప్రతినిధి)

రైతులు పండించిన చివరి గింజవరకు దాన్యాన్ని కొనుగోలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా కోరారు. చుంచుపల్లి మండల పరిధిలోని పెనగడప గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఐ జిల్లా నేతల బృందం బుధవారం సందర్శించింది. కొనుగోలు ప్రక్రియ, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ ఆరుగాలం పండించిన పంటలను పూర్తి స్థాయిలో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిన భాద్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. పెనగడప గ్రామ పరిధిలో 40 ఏకరాల మేర రైతులు 1001రకం వరిదాన్యాన్ని పండించారని, దీన్ని అధికారులు కొనుగోలు చేసేందుకు నిరాకరిస్తున్నారని, ప్రభుత్వం, సంబందిత ప్రభుత్వ శాఖల అధికారులు స్పందిం చాలని కోరారు. గత ఏడాది తాలు, మట్టి పెల్లలు, తడిసిన ధాన్యం పేరుతో మిల్లర్లు రైతులను లూటీ



చేసిన సంఘటనలు చోటుచేసుకున్నాయ న్నాని, దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని కోరారు. కొనుగోలు చేసిన దాన్యానికి సంబందించి డబ్బులను ఎలాంటి జాప్యం చేయకుండా రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతీ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులకు రవాణా భారాన్ని తగ్గించాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలను రైతులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, దళాలరును ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. కేంద్రాన్ని సందర్శించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, దుర్గరాశి వెంకటేశ్వర్లు, వై.శ్రీని వాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, జి.వీరాస్వామి, వైస్ ఎంపిపి వట్టికొండ మల్లికార్జున్ రావు, నీడాల సుధాకర్, కట్టా పుల్లయ్య, నాగయ్య, అమర్, మన్నె బద్దర్రావు, కట్టా ఉదయకుమార్, చినరామయ్య, సాంబశివరావు, మూతె వెంకటయ్య, షేక్ ఐషీర్, యాకూబాన్, బుడగం శంకర్ తదితరులు ఉన్నారు.

## మెడికల్ అన్‌పిట్ ఐన వారి పిల్లలకి
# త్వరగా ఉద్యోగం ఇవ్వాలి

- టీబీజీకేస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ
- గోదావరి ఖనిలో సెంట్రల్ వర్కింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు




శామ్, నవంబర్23(కెరటం ప్రతినిధి)

మెడికల్ అన్‌పిట్ ఐన వారికి త్వరగా వారి పిల్లలకు ఉద్యోగం ఇవ్వాలని టీబీజీకేస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ కోరారు. గోదావరి ఖనిలో టీబీజీకేఎస్ అధ్యక్షులు వెంకటరావు



అధ్యక్షతన సెంట్రల్ వర్కింగ్ కమిటీ సమావేశం బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా జనరల్ సెక్రెటరీ మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కేంగర్ల మల్లయ్య హాజరయ్యారు. ఈ సమావేశంలో టీబీజీకేస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపుకృష్ణ మాట్లాడుతూ జీకే ఓసి క్లోజ్ అవుతుందని, కే సెవెన్ ఓసి త్వరలోనే ఓపెన్ అవుతుందని, దానిలో జీకే ఓసిలో ఎలాగైతే ఓబి కోల్ తీశారో అదేవిధంగా వికె ఓసిలో కూడా తీసే విధంగా యాజమాన్యతో మాట్లాడగలరని తెలిపారు. అదేవిధంగా మెడికల్ అన్ పిట్ ఐన వారికి త్వరగా వారి పిల్లలకు ఉద్యోగం ఇవ్వాలని వారికి సంబంధించిన సెటిల్మెంట్స్ కూడా వెంటనే చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో కొత్తగూడెం ఏరియా నుండి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ,రీజినల్ సెక్రటరీ వీరభద్రం ,సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండా రాయలింగు, సెంట్రల్ కమిటీ మెంబర్స్ మురాద్, సూరిబాబు, విప్లవ రెడ్డి, మోహన్ రెడ్డి, జల్లి కిరణ్ ,ట్రెజరర్ గోపు కుమార్ పాల్గొన్నారు.



# అధైర్యపడకండి..

- ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా అండ
- మంచి అధికారిని కోల్పోవడం బాధాకరం
- ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు
- మంత్రులతో కలిసి ఎఫ్ఆర్వో చలమల శ్రీనివాస రావు భౌతిక కాయానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్

శామ్, నవంబర్23(కెరటం ప్రతినిధి)



అధైర్యపడవద్దని, ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా ఎఫ్ఆర్వో చలమల శ్రీనివాస రావు కుటుం బానికి అండగా ఉంటుందని, మంచి అధికారిని కోల్పోవడం బాధాకరమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రు గొండ మండలం బెండలపాడు గ్రామం ఎర్రబొడులో ఘటనలో మృతి చెందిన శ్రీనివాసరావు మృతదేహాన్ని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు బుధవారం నాడు ఖమ్మం జిల్లా రఘునాథపల్లి మండలం ఈర్లపూడి గ్రామంలో సందర్శించి భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రభుత్వం తరుపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శ్రీనివాసరావు ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన శ్రీనివాసరావు కుటుంబానికి ముఖ్యమంత్రి కేసీఅర్ ప్రభుత్వం తరుపున రూ.50 లక్షలు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇంటి స్థలం ప్రకటించిందన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా కల్పించారు.

## ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ మృతి బాధాకరం

- ప్రభుత్వ అధికారులపై దాడులు సరికాదు
- టీఎన్‌జీవోస్ సీటీవో జిల్లా అధ్యక్షులు వంగర సీతారాములు
- శ్రీనివాసరావు మృతి పట్ల ఘన నివాళి

శామ్, నవంబర్23(కెరటం ప్రతినిధి)



ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ మృతి బాధా కరమని, ప్రభుత్వ అధికారులపై దాడులు సరికాదని టీఎన్‌జీవోస్ అనుబంధ కమర్షి యల్ ట్యాక్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వంగర సీతారా ములు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గుత్తికోయల దాడిలో ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస రావు మృతి చెందడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసినారు. గుత్తికోయలు అర్థం లేని ఆవేశంతో ఆయ నపై దాడికి దిగి తీవ్రంగా గాయపర్చడం, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడవడం విచారకరమన్నారు. వృత్తి ధర్మం పాటిస్తూ నిబద్ధత, అంకితభావంతో పని చేస్తున్న ఒక అధికారిపై గుత్తికోయలు దాడి చేయడం శోచనీయమన్నారు. ఈ దారుణానికి ఒడిగట్టిన వారిని వెంటనే గుర్తించి, అరెస్టు చేయాలని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను టీఎన్‌జీవోస్ యూనియన్, ఉద్యోగ జేఏసి పక్షాన డిమాండ్ చేసారు. శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు వారు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# విద్య,ఉపాధి కోసం

# యువత ఐక్యం కావాలి!!

- నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి
- తెలంగాణ రాష్ట్రంలో జరిగే 17వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరభద్రం
- సాధన జూనియర్ కళాశాలలో "నూతన జాతీయ విద్యా విధానం-ఓ పరిశీలన" అనే అంశంపై సెమినార్



**శామ్, నవంబర్23(కెరటం ప్రతినిధి)**

విద్య,ఉపాధి కోసం విద్యార్థులు,యువత ఐక్యం కావాలని, నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో జరిగే 17వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరభద్రం తెలిపారు. జూలూరుపాడు మండల కేంద్రంలో స్థానిక సాధన జూనియర్ కళాశాలలో కొత్తగూడెం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం డివిజన్ అధ్యక్షులు బోడ అభిమిత్ర అధ్యక్షతన "నూతన జాతీయ విద్యా విధానం-ఓ పరిశీలన" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు.ఈ సెమినార్ కు ప్రధాన వక్తగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 13 నుండి 16 వరకు తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగే ఎస్ఎఫ్ఐ 17వ అఖిలభారత మహాసభల జయప్రదం చేయాలని కోరారు.దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత విద్యా,ఉపాధి కోసం ఐక్యం కావాలని పిలుపునిచ్చారు.విద్య కార్పోరేటీకరణ, వ్యాపారీకరణ, కాషాయీకరణ ను ప్రోత్సహించే నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని కోరారు.దేశ విద్యారంగం ఎదుర్కొంటున్న అనేక సవాళ్ళపై అనేక తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు.ఈ మహాసభలో భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పన చేసి ఆయా సమస్యలపై పరిష్కారం చేసే వరకు ఉద్యమిస్తామని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా రంగాన్ని గాలికొదిలేశాయనీ, ప్రైవేటు శక్తులకు పాలక వర్గాలు కొమ్ముకాస్తున్నాయన్నారు.పాఠశాల విద్యలో,ఉన్నత విద్యలో, ఉపాధ్యాయ విద్యలో,వృత్తి విద్యలో అనేక విద్యార్థి వ్యతిరేక ప్రతిపాదనలు చేసారనీ,ఈ విద్యా విధానం సమాజ గమనాన్ని తిరోగమింపజేస్తుందన్నారు.కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి కనీస నిధులు కేటాయించకుండా నూతన విద్యా విధానం ఎలా అమలు చేస్తారనీ అన్నారు.ఈ విద్యా విధానం అట్టడుగు వర్గాల రిజర్వేషన్లపై, రీయింబర్స్మెంట్ పై పరోక్ష దాడి చేస్తుందన్నారు.పరిశోధక విద్యార్థుల ఫెలోషిప్ లలో కోత విధిస్తున్నారనీ,మైనారిటీ పరిశోధక విద్యార్థులకిచ్చే ఫెలోషిప్ లలో గణనీయంగా కోత విధిస్తున్నారనీ అన్నారు.విద్యార్థుల మెదళ్ళలో మత ఛాందస భావాజాలాన్ని చొప్పించేందుకు ఈ విద్యా విధానాన్ని పావుగా వాడుకుంటున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఎస్ఎఫ్ఐ 17వ అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల సివిక్స్ అధ్యాపకులు పద్మారావు, జూలూరుపాడు మండల కార్యదర్శి జమ్మి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

- వృద్ధాశ్రమంలో అన్నదానం
- ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**శామ్, నవంబర్23(కెరటం ప్రతినిధి)**

బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఆర్.యస్ ప్రవీణ్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆధ్వర్యంలో హెడ్ ఆఫీస్ వద్ద గల జ్యోతి వృద్ధాశ్రమంలో వృద్ధులచే కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ 9 సంవత్సరాలు గురుకుల కార్యదర్శిగా ఉన్నత పదవీలో కొనసాగి లక్షలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందించిన గొప్ప వ్యక్తిగా అభివర్ణించారు. జనాభాలో 85 శాతానికి పైగా ఉన్న బహుజనుల జీవితాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో అత్యున్నత ఐపీఎస్ ఉద్యోగాన్ని తృణప్రాయంగా వదిలివేసిన త్యాగశీలి అని అన్నారు.. బీఎస్పీ శ్రేణులు ఆయనను ఆదర్శంగా తీసుకొని తెలంగాణలో బహుజన రాజ్యం సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి, నాగుల రవికుమార్, చెనిగారపు నిరంజన్ కుమార్, వంగా రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా


# కో-ఆర్డినేటర్‌గా ఏలూరి రాజేష్ కుమార్



**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన సత్కారం**

**శామ్, నవంబర్23(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా ఏలూరి రాజేష్ కుమార్ ని నియమిస్తూ సోషల్ మీడియా చైర్మన్ మన్నె సతీష్, స్టేట్ కో-ఆర్డినేటర్ నవీన్ పెట్టేం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏలూరి రాజేష్ కుమార్ మాట్లాడుతూ తన కష్టానికి లభించిన ఫలితమే నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా చేసిందని, కాంగ్రెస్ పార్టీ కోసం తాను అహర్నిశలు చేసిన కష్టాన్ని గుర్తించి తన మీద నమ్మకంతో ఈ పదవీ ఇచ్చిన స్టేట్ సోషల్ మీడియా చైర్మన్ మన్నె సతీష్, స్టేట్ కో-ఆర్డినేటర్ నవీన్ పెట్టేంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇచ్చిన బాధ్యతను కాంగ్రెస్ పార్టీ కోసం శిరసా వహించి కర్తవ్యాన్ని నెరవేరుస్తానని, టి.ఆర్.యస్, బి.జె.పి పార్టీలు కలిసి అవలంబిస్తున్న నిరంకుశ పాలనను ప్రజలకు కళ్ళకు కట్టినట్టు సోషల్ మీడియా ద్వారా తెలిసేట్టు చేస్తానని, కాంగ్రెస్ పార్టీ అధికారములోకి వచ్చే వరకు కూడా అలుపెరుగకుండా కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ పదవి రావడానికి కృషి చేసిన పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సి.ఎల్.పి నేత భట్టి విక్రమార్క, మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరీ, మాజీ మంత్రి, ప్రస్తుత సీనియర్ పీసీసీ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్, డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొడెం వీరయ్య, టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన సత్కారం...**

కొత్తగూడెం కాంగ్రెస్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా ఏలూరి రాజేష్ కుమార్ నియమితులైన సందర్భంగా వెంకటేశ్వర కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, వీరయ్యచౌదరి, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంథొటి పాల్, మాజీ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గిన్నారపు నాగేందర్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, లక్మిదేవిపల్లి ఎస్సి సెల్ మండల అధ్యక్షులు కొప్పుల రమేష్, లీగల్ సెల్ నాయకులు అరకల కరుణాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేలేటి వెంకటేశ్వర్లు, ఫైజుద్దీన్, జోసఫ్గారు, ఫక్రోద్దీన్, భూక్య శ్రీనివాస్, గడ్డిగుట్ట నరేష్, కేశవ్, చంద్రుగొండ ఎంపీటీసీ సురేష్, చెందర్, పవన్ పాల్గొని ఏలూరి రాజేష్‌ను ఘనంగా సత్కరించారు.